# నాటేది నరికేందుకేనా

## వాల్టాకు తూట్లు

- ఈ అధికారిపై చర్యలు తీసుకునేది ఎవరు



12




## నిండా ముంచిన రెయిన్‌బో రియల్ సంస్థ

- హెచ్ఎండీఏ వెంచర్ కానీ ప్రభుత్వ స్థలంలో 42 విల్లాలు
- పది ఏళ్ల తర్వాత వెలుగులోకి వచ్చిన భారీ మోసం
- లక్షల ఇఎంఐలు కడుతూన్న తమకు చావే శరణ్యమని లబోదిబోమంటున్న బాధితులు

12


తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

ఆదివారం, నవంబర్ 30, 2025 | సంపుటి-1 సంచిక-347 పేజీలు- 14

The Largest Readers Local Digital Daily









# కేసీఆర్ దీక్ష.. ఒక చరిత్ర..

## ఉద్యమాల గడ్డ సిద్దిపేట

- ఉద్యోగుల గర్జనకు భారీ స్పందన
- నవంబర్ 29 ఉద్యమాన్ని మలుపుతిప్పిన రోజు
- కేసీఆర్ ఆమరణ దీక్షతో కదిలిన ఢిల్లీ
- ఎన్నో త్యాగాల ఫలితం నేడు ఈ రాష్ట్రం
- తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో నినాదంతో ముందకు..
- ఉద్యమ ద్రోహి రేవంత్ రెడ్డికి కోదండ రామ్ దగ్గరయ్యాడు
- మన నిధులు, మన నీళ్లు మనకు దక్కేలా చేసింది కేసీఆర్
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు

కేసీఆర్ దీక్ష ఒక చరిత్ర అని.. నవంబర 29 ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రం పొన్నాలలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో దీక్ష దివస్ లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు , దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్సిలు దేశపతి శ్రీనివాస్ యాదవ రెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఇటీవల మరణించిన ఉద్యమ కారుడు అందెశ్రీకి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ... ఉద్యమానికి సిద్దిపేటకు అవినాభావ సంబంధం ఉందని.. సిద్దిపేటలో జరిగిన ఉద్యోగుల గర్జన ఒక చరిత్ర అన్నారు. కేసీఆర్ ఆమరణ దీక్ష ఒక చరిత్ర.. ఎన్నో త్యాగాల ఫలితం నేడు ఈ రాష్ట్రం అన్నారు.

- సిద్దిపేట, సిరి న్యూస్


4,5,6లో




# కోవర్టులతో.. బీ అలర్ట్!

## గ్రామాల్లో ఊపందుకుంటున్న పంచాయతీ పాలిట్రిక్స్

7

- జిల్లాలో అనుచరులను రంగంలోకి దింపి సమాచార సేకరణ
- సెల్ ఫోన్ లలో మాట్లాడేందుకు జంకుతున్న అభ్యర్థులు
- దమ్మీ నామినేషన్లతో జోరుగా బ్లాక్ మెయిల్ రాజకీయం
- గెలిచేందుకు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్న నేతలు

నామినేషన్ల స్వీకరణ మొదలుకావడంతో పల్లె రాజకీయాలు మరింతగా ఊపందుకుంటున్నాయి. నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు ఓటర్ల మద్దతును కూడగట్టేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే అందరికీ జై కొడుతున్న ఓటర్లు ఎవరికీ మద్దతుగా నిలుస్తారో? అర్థం కాని పరిస్థితి ఉందని అభ్యర్థులు పేర్కొంటున్నారు. గెలిచేంత వరకు అంతా అయోమయంగానే కనిపిస్తుందని చెబుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో నిత్యం అభ్యర్థుల వెంటే ఉంటున్న కోవర్టులు సమాచారాన్ని ఇతరులకు చేరవేసే అవకాశం ఉందంటున్నారు. దీంతో గెలుపు అవకాశాలు దెబ్బ తింటాయని అభ్యర్థులు భయపడుతున్నారు. గెలుపుకోసం ఎత్తుకు పైఎత్తులు వేస్తున్న అభ్యర్థులు ప్రత్యర్థుల వ్యూహాలను పసిగట్టే ప్రయత్నం చేస్తున్నారు.

- మెదక్ ప్రతినిధి, (సిరి న్యూస్)




## దీక్షా దివస్.. చారిత్రక ఘట్టం

- తెలంగాణ మలివిడత ఉద్యమంలో కీలకం
- మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి

3

## నా గెలుపునకు మీరు మీ గెలుపునకు నేను

- అందుబాటులో ఉంటా కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా
- ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి

2



# నా గెలుపునకు మీరు.. మీ గెలుపునకు నేను

- 6 గ్యారంటీలు అబద్ధం రేవంత్ రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యం
- 42% బీసీ రిజర్వేషన్ పచ్చి మోసం
- కాంగ్రెస్ బిజెపి తోడుదొంగలు
- ఎమ్మెల్యే కోటా కింద 1400 ఇండ్లు నేనే ఇస్తా
- గ్రూపు రాజకీయాలకు స్వస్తి పార్టీ అభ్యర్థి గెలుపుకు చేయండి కృషి
- పార్టీకి ద్రోహం చేస్తే కఠిన చర్యలు
- ఆశ వాహూలకి పార్టీ పదవులు
- స్థానిక ఎన్నికల ముందు చీరలు రైతు బోనస్
- 90 శాతం పైగా స్థానాలు గెలుద్దాం కేసిఆర్ కి బహుమతి గా ఇద్దాం
- ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి

## అందుబాటులో ఉంటా కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా

**కౌడిపల్లి నవంబర్ 29 ( సిరి న్యూస్ )**

నేను ఎమ్మెల్యేగా గెలవడానికి మీరు కష్టపడ్డారు పార్టీ అభ్యర్థులుగా మీ గెలుపుకు నేను కృషి చేస్తానని కార్యకర్తలు కష్టపడి పనిచేసి స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటాలని ఐక్యంగా ఉండి అత్యధిక స్థానాలను గెలుపొంది విధంగా ప్రణాళికలు రూపొందించాలని పార్టీకి కష్టపడి పని చేస్తే సముచిత స్థానం ఉంటుందని నరసాపురం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు శనివారం మండల కేంద్రమైన కౌడిపల్లి లో శ్రీ లక్ష్మీనరసింహ గార్డెన్స్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు సారా రామా గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు సర్పంచ్ పదవి ఎంతో ప్రాముఖ్యమైనదని గ్రామాభివృద్ధి జరగాలంటే ప్రజల కోసం శ్రమించే నాయకున్ని ఎన్నుకోవాలన్నారు. కార్యకర్తలు నాయకులు ఐక్యంగా ఉండి ఎక్కువ సర్పంచ్ స్థానాలను గెలుపొందే విధంగా కృషి చేయాలన్నారు. గ్రూపు రాజకీయాలకు స్వస్తి పలికి పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలన్నారు .పార్టీలో కష్టపడిన వారికి సముచిత స్థానం ఉంటుందన్నారు. ఎవరే గాని పార్టీకి ద్రోహం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనను ప్రజలకు వివరించాలన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కెసిఆర్ చేసిన అభివృద్ధిని ప్రతి గడపకు తెలియజేసి పార్టీ అభ్యర్థి గెలుపుకు పాటుపడాలన్నారు. కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని దివాలా తీసిందని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ యావత్ తెలంగాణ రైతులను మోసం చేశారని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి కేవలం ఎన్నికల సమయంలోనే పథకాల ఆశ చూపెడుతున్నారని అన్నారు. పండగల తర్వాత చీరలు పంచడమేందని అన్నారు. గత ప్రభుత్వంలో 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్క మహిళకి ప్రభుత్వం తరపున చీరలు పంపిణీ చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మహిళా సంఘాలకు చీరలు పంచి మిగతా మహిళలను అవమానించారని అన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే అన్ని విధాల రాష్ట్రం వెనుకబడిపోయిందని మండిపడ్డారు .రేవంత్ రెడ్డి 6 గ్యారంటీలు విస్మరించారని అన్నారు. అందుబాటులో ఉండి 90 శాతం అభ్యర్థులు గెలవడానికి కృషి చేస్తానని అన్నారు. పార్టీ తరఫున మండల కమిటీ వేసి సమస్య ఆత్మక విషయాలలో కమిటీ పాల్గొని సమస్యను పరిష్కరించాలన్నారు.



### 42% బీసీ రిజర్వేషన్ అంటూ రేవంత్ రెడ్డి కాలయాపన

కాంగ్రెస్ బిజెపిలు తోడుదొంగలు అని ప్రతిసారి మోసం చేస్తే ప్రజలు నమ్మరు ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ ప్రభుత్వమే కాదు ఎమ్మెల్యే కోటా కింద ఇండ్లను నేను కూడా ఇస్తానని అన్నారు. మండలంలో వివిధ గ్రామాల కు కొత్త రోడ్లు మంజూరయ్యాయని ఎస్సీ కాలనీ సిసి రోడ్లు మంజూరయ్యాయని గుర్తు చేశారు .ప్రతి బి ఆర్ ఎస్ కార్యకర్త గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో మాజీ సీడీ సీ చైర్మన్ దుర్గా రెడ్డి మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ,చంద్రా గౌడ్ , రాష్ట్ర నాయకు లు సంతోష్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాజు నాయక్, మాజీ వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా,ప్రవీణ్ ,,కాంత రావు, శ్యామ్, ఎల్లం ,సుందర్,సంజీవ్ ,అమర్ సింగ్ , పోలా నవీన్ కుమార్ , సందీప్ కుమార్ మనోహర్ రెడ్డి , సలీం సత్యనారాయణ రెడ్డి, శివారెడ్డి ఫాష , సంతోష్ గౌడ్ వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల చివరి రోజు అధికారుల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్, నవంబర్ 29(సిరిన్యూస్): గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి దశ నామినేషన్ల స్వీకరణకు శనివారం చివరి రోజు కావడంతో నామినేషన్లు దాఖలు చేసేందుకు అభ్యర్థులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు స్వీకరణకు నామినేషన్ పత్రాలు, హెల్ప్ డెస్క్ లతో సిద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. కలెక్టర్ క్యాంపస్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు పలు సలహాలు సూచనలు అందించారు.ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరణకు సమయం ఉందని, అభ్యర్థులు నిర్దేశించిన సమయంలోగా నామినేషన్లు వేసుకోవాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు, మార్గదర్శకాలు, రద్దీ నియంత్రణ చర్యలకు అన్ని ఏర్పాట్లుతో సిద్దంగా ఉంచాలని ఆయన సూచించారు. టెలీకాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు ఎంపీడీవోలు ఆర్వోలు ఏఆర్వోలు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









# దీక్షా దివస్.. చారిత్రక ఘట్టం

## తెలంగాణ మలివిడత ఉద్యమంలో కీలకం

- **తెలంగాణ రాష్ట పోరాటంలో కేసీఆర్ చేసిన త్యాగం, కృషి మరువలేనిది**
- **అరవై ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష సాకారానికి ఆ దీక్ష బలమైన ఆయుధంగా నిలిచింది**
- **మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి**





**మెదక్ ప్రతినిధి:నవంబర్29(సిరి న్యూస్) :** దీక్షా దివస్ తెలంగాణ మలివిడత ఉద్యమంలో చారిత్రక ఘట్టమని, తెలంగాణ రాష్ట పోరాటంలో కేసీఆర్ చేసిన త్యాగం, కృషి మరువలేనిది.అరవై ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష సాకారానికి ఆ దీక్ష బలమైన ఆయుధంగా నిలిచిందని మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు.బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్ష దివాస్ కార్యక్రమం శనివారం మెదక్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మదేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి.సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు,మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, పీఏసిఎస్ చైర్మన్ సిహెచ్.హనుమంత్ రెడ్డి,జిల్లా నాయకులతో కలసి జిల్లా పార్టీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అమరుల స్థూపానికి నివాళులు అర్పించారు. తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు. కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఉద్యమం నాటి ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభించి నాయకులు కార్యకర్తలతో తిలకించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన దశా దిశను మార్చిన అపురూప గట్టమే దీక్ష దివస్ అని మెదక్ జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ మలివిడత ఉద్యమ చరిత్రలో దీక్షా దివస్ ఒక మహత్తర ఘట్టంగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన పోరాటంలో కేసీఆర్ చేసిన త్యాగం, కృషి ఏనాడూ మరువలేనిది. 'కేసీఆర్ సచ్చుడో--- తెలంగాణ వచ్చుడో' అన్న ధృఢ సంకల్పంతో ఆయన చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ప్రజా ఉద్యమానికి నూతన దిశను చూపింది" అని గుర్తుచేశారు.అరవై ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష సాకారానికి ఆ దీక్ష బలమైన ఆయుధంగా నిలిచిందని అన్నారు. కేసీఆర్ సారథ్యంలో సబ్బండ వర్గాలన్నీ ఏకమై ఉద్యమాన్ని విజయవంతం చేయడానికి అండగా నిలిచాయని గుర్తు చేశారు. సబ్బండ వర్గాలను ఒక తాటిపైకి తీసుకువచ్చి, ఉద్యమానికి మలుపుతిప్పిన రోజు నవంబర్ 29 ఎప్పటికీ చారిత్రాత్మకంగా నిలుస్తుంది. ఈ దినం భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చేలా అందరం కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు..తెలంగాణ నలు దిక్కులను ఏకం చేసిందే దీక్షా దివాస్ అని కొనియాడారు. 11 రోజుల కఠోర దీక్షకు దక్కిన ఫలితమే తెలంగాణ రాష్ట్రమని పేర్కొన్నారు.2009 నవంబర్ 29 చరిత్ర మలుపు తిప్పిన రోజు.. చారిత్రాత్మక రోజు అని అన్నారు. నవంబర్ 29 కేసీఆర్ దీక్ష ఫలితం, అమరుల త్యాగ ఫలితం తెలంగాణ రాష్ట్రం అని పేర్కొన్నారు. నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 లేదు.. డిసెంబర్ 9 లేకపోతే జూన్ 2 లేదని అన్నారు.జూన్ 2 లేకపోతే తెలంగాణ ఎక్కడిది రేవంత్ రెడ్డికి సీఎం పదవి ఎక్కడిది అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లాలోని వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు,మాజీ జెడ్పిటిసిలు,ఎంపీపీలు,మున్సిపల్ కౌన్సిలర్లు,మాజీ సర్పంచ్ లు ఉద్యమకారులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# కేసీఆర్ దీక్ష.. ఒక చరిత్ర..

## ఉద్యమాల గడ్డ సిద్దిపేట

- ఉద్యోగుల గర్జనకు భారీ స్పందన
- నవంబర్ 29 ఉద్యమాన్ని మలుపుతిప్పిన రోజు
- కేసీఆర్ ఆమరణ దీక్షతో కదిలిన ఢిల్లీ
- ఎన్నో త్యాగాల పలితం నేడు ఈ రాష్ట్రం
- తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో నినాదంతో ముందకు..
- ఉద్యమ ద్రోహి రేవంత్ రెడ్డికి కోదండ రామ్ దగ్గరయ్యాడు
- మన నిధులు, మన నీళ్లు మనకు దక్కేలా చేసింది కేసీఆర్
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు

**సిద్దిపేట, సిరి న్యూస్:**
కేసీఆర్ దీక్ష ఒక చరిత్ర అని.. నవంబర 29 ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రం పొన్నాలలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో దీక్ష దివస్ లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు , దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్సీలు దేశపతి శ్రీనివాస్ యాదవ రెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఇటీవల మరణించిన ఉద్యమ కారుడు అందెశ్రీకి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ... ఉద్యమానికి సిద్దిపేటకు అవినాభావ సంబంధం ఉందని.. సిద్దిపేటలో జరిగిన ఉద్యోగుల గర్జన ఒక చరిత్ర అన్నారు. కేసీఆర్ ఆమరణ దీక్ష ఒక చరిత్ర.. ఎన్నో త్యాగాల పలితం నేడు ఈ రాష్ట్రం అన్నారు. తెలంగాణ వచ్చేదాకా నా ప్రాణం పోదూ అని నాకు దైర్యం చెప్పిన నాయకుడు కేసీఆర్ అన్నారు. నేను సచిపోను ఒకవేళ చస్తే నా శవం పై తెలంగాణ జెండా పెట్టాలని కెసిఆర్ అన్నాడని గుర్తు చేశారు. పిసీసీ చీఫ్ మహేష్ గౌడ్ నేడు మూర్ఖంగా మాట్లాడుతున్నాడు అన్నారు. ప్రణబ్ ముఖర్జీ కేసీఆర్ కోసం ఒక పేజీ వ్రాశాడని.. ప్రణబ్ ముఖర్జీ గారు తాను వ్రాసిన ఆత్మకత పుస్తకం లో బుక్ లో కేసీఆర్ కోసం ఒక పేజీ వ్రాసాడన్నారు. డిసెంబర్ 9 ప్రకటన కెసిఆర్ దీక్ష ఫలితమే అన్నారు. దీక్ష చేసింది బీఆర్ఎస్ నాయకులు అయితే కక్షలు కాంగ్రెస్ వాళ్ళవి అన్నారు. మిలియన్ మార్చ్ మా



వంతు మిలియన్ ల కొద్ది డబ్బులు మూటలు కట్టి ఢిల్లీకి పెంపుడు కాంగ్రెస్ కే చెందిందన్నారు. తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్ రెడ్డికి కోదండ రామ్ దగ్గర అయ్యాడని.. మన నిధులు, మన నీళ్లు మనకు దక్కేలా చేసింది కేసీఆర్ అన్నారు. కృష్ణ నది నీళ్ల పంపకం పై ఆంధ్ర రాష్ట్రం తెలంగాణ ఉద్యమాన్ని కించపరిచేలా ట్రిబ్యునల్ ముందు మూడు రోజులుగా వాదిస్తుందన్నారు. ఉత్తం కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డికి చీము నెత్తురు లేకుండా మాట కూడా మాట్లాడడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర మూడు కోట్ల ఆత్మగౌరవాన్ని కించపరచాలని చూడకండని.. రాష్ట్రం రావడం వల్లనే తెలంగాణ పచ్చని మాగాణి గా మారి పంటలు పండుతున్నాయన్నారు. గ్లోబల్ సమ్మిట్ పెట్టీ భూములు అమ్ముకునేందుకు రేవంత్ రెడ్డి చూస్తున్నాడని.. రాష్ట్రం ఉన్నంత కాలం కెసిఆర్ చరిత్ర ఉంటుందన్నారు.







# ఉద్యమ గడ్డలో ఉత్సాహం

**పట్టణం ప్రధాన రహదారిలో భారీ బైక్ ర్యాలీ**

- 16 ఏళ్ల చారిత్రాత్మక దీక్షను స్మరిస్తూ.. సిద్దిపేటలో ఘనంగా దీక్షా దివస్ వేడుకలు..
- వందలాది మందిగా తరలి వచ్చిన గులాబీ శ్రేణులు

## ఉద్యమ యోధులను స్మరిస్తూ.. మహనీయులకు నివాళ్లు అర్పిస్తూ...

**సిద్దిపేట, సిరి న్యూస్:** నవంబర్ 29 కేసీఆర్ చారిత్రాత్మక దీక్షకు 16 ఏళ్లు అయిన సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆధ్వర్యంలో దీక్షా దివస్ కార్యక్రమం ఘనంగా జరిగింది.. ఈ సందర్భంగా సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ నుండి పొన్నాల జిల్లా పార్టీ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఉద్యమ గడ్డ పై ఉద్యమ ఉత్సాహం గా బైక్ ర్యాలీ సాగింది.. ఒక వైపు ఉద్యమ యోధులు... మరో వైపు మహనీయులను స్మరిస్తూ సిద్దిపేట పట్టణంలో బైక్ ర్యాలీ సాగింది.. రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించి అనంతరం బైక్ ర్యాలీ ప్రారంభం అయింది.. కోటిలింగాల దేవాలయం వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి వందనం సమర్పించారు... అలానే ఆచార్య జయశంకర్ గారి విగ్రహానికి పూల మాల వేసీ నివాళ్లు అర్పించారు.. పాత బస్టాండ్ వైపు సాగుతు పాత బస్టాండ్ వద్ద పూలె విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి నివాళ్లు అర్పించారు.. బిజెఆర్ చౌరస్తా వద్ద బీజెఆర్ విగ్రహానికి నివాళులర్పించి రంగదాంపల్లి అమర వీరుల స్థూపం వద్ద అమరుల ను స్మరించుకున్నారు.. అనంతరం 1531రోజుల దీక్షా శిభిరం స్మృతి చిహ్నంను క్యాంప్ కార్యాలయం వద్ద పునః ప్రారంభం చేశారు.. ఇలా నాటి ఉద్యమ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ బైక్ ర్యాలీ నిర్వహించి ఉద్యమ గడ్డ పై ఉద్యమ స్మృతులను మరో సారి గుర్తు తెచ్చుకోని పార్టీ శ్రేణులకు కొత్త ఉత్సాహన్ని ఇచ్చారు.















# ఉద్యమకారుల త్యాగాలు మరువలేనివి





- తెలంగాణ సాధనలో వారి పాత్ర కీలకం
- స్వరాష్ట్రం వచ్చాక ఉద్యమకారుల కుటుంబాలకు అండగా నిలిచాం
- కేసీఆర్ హయాంలో వారి కుటుంబీకులు ఉద్యోగాలు
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి
- దీక్షా దివస్ సందర్భంగా అమర వీరుల కుటుంబాలకు సన్మానం

**సిద్దిపేట, సిరి న్యూస్ :** ఉద్యమకారుల త్యాగాలు మరువలేనివని, తెలంగాణ సాధనలో వారి పాత్ర కీలకమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన ముగ్గురు ఉద్యమ నాయకులు తెలంగాణ రావాలి ఇక వస్తదో రాదో అనే ఆవేదన చెంది ముగ్గురు చనిపోయారు.. అవునూరు సత్తయ్య తెలంగాణ ఉద్యమ సమయం లో చనిపోయారు.. కేసీఆర్ ప్రభుత్వంలో వారి కుమారుడు సందీప్ కు విద్యాశాఖ లో ఉద్యోగం ఇచ్చారు.. అదేవిదంగా అదే గ్రామానికి చెందిన శ్రీకాంత్ చనిపోయారు అతని తమ్ముడు శ్రీదర్ కు వెటర్నరీ శాఖలో ఉద్యోగం ఇచ్చారు. అదేవిధంగా కన్నబోయిన ఐలయ్య ఉద్యమ సమయంలో తెలంగాణ కోసం పోరాడుతు ఇక తెలంగాణ రాదు. ఈ కాంగ్రెస్ ఇవ్వదు అనే ఆవేదనతో చనిపోగా వారి కుటుంబంలో వారి కుమారునికి నర్సిములు కు ఉద్యోగం ఇచ్చారు.. దీక్షా దివస్ సందర్భంగా వారి త్యాగలను కొనియాడారు.. వారిని స్మరిస్తూ వారి కుటుంబాలను మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు , కొత్త ప్రభాకర్ రెడ్డి సన్మానం చేశారు.











# కోవర్టులతో.. బీ అలర్ట్!

## గ్రామాల్లో ఊపందుకుంటున్న పంచాయతీ 'పాలిట్రిక్స్'

- జిల్లాలో అనుచరులను రంగంలోకి దింపి సమాచార సేకరణ
- సెల్ ఫోన్ లలో మాట్లాడేందుకు జంకుతున్న అభ్యర్థులు
- డమ్మీ నామినేషన్లతో జోరుగా బ్లాక్ మెయిల్ రాజకీయం
- గెలిచేందుకు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్న నేతలు

**మెదక్ ప్రతినిధి: నవంబర్29 (సిరి న్యూస్) :** ఉమ్మడి మెదక్ జిల్లాలో నిత్యం అభ్యర్థుల వెంటే ఉంటున్న కోవర్టులు సమాచారాన్ని ఇతరులకు చేరవేసే అవకాశం ఉందంటున్నారు. దీంతో గెలుపు అవకాశాలు దెబ్బ తింటాయని అభ్యర్థులు భయపడుతున్నారు. నలుగురి ముందు ఆలోచించి మరీ మాట్లాడే పరిస్థితి ఉందంటున్నారు. గెలుపుకోసం ఎత్తుకు పైఎత్తులు వేస్తున్న అభ్యర్థులు ప్రత్యర్థుల వ్యూహాలను పసిగట్టే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా కోవర్డుల పాత్ర కీలకంగా కనిపిస్తుంది. అప్రమత్తమైన అభ్యర్థులు ఎప్పటికప్పుడు మారుతున్న రాజకీయ పరిస్థితులను అంచనా వేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. ఏదైనా అనుమానం వస్తే జాగ్రత్త పడుతున్నారు. అందరి ముందుకాకుండా ప్రత్యేకంగా మాట్లాడేందుకే ఆసక్తి చూపుతున్నారు. రహస్య ప్రదేశాల్లో సమావేశాలు జరుపుతూ ఎలాగైనా గెలిచేందుకు మంతనాలు జరుపుతున్నారు.

### పక్కా సమాచారంతోనే ముందుకు..

పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రత్యేకంగా అనుచరగణాన్ని ఏర్పాటు చేసుకుంటున్నారు. మద్దతు దారులతో ప్రజల్లోకి వెళ్తూ ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అయితే అన్ని గ్రామాలలో సర్పంచ్ పదవి కోసం పోటాపోటీ అన్నట్లుగా కనిపిస్తుంది. ప్రచారంతో ఖర్చులు, హామీలను ఇవ్వడంలోను నువ్వానేనా? అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. తమ అనుచరులను రంగంలోకి దింపుతున్న అభ్యర్థులు ఓటర్లు ప్రత్యర్థుల కదలికలను పసిగడుతున్నారు. ముఖ్యంగా గ్రామాల్లోని ప్రధాన కూడళ్లు, హోటళ్ల వద్ద నలుగురు కలిసి మాట్లాడుకోవడంపై దృష్టి సారిస్తున్నారు. ఎవరు ఎలా మాట్లాడుతున్నారు? ఎవరికి మద్దతుగా నిలుస్తున్నారు? అనేది ముందే తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాకుండా పక్కా సమాచారంతోనే అడుగు ముందుకు వేస్తున్నారు. అలాగే తమ అనుచరుల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తూ అప్రమత్తమవుతున్నారు.

### నామినేషన్ల రాజకీయం

మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ ముగుస్తుండటంతో చివరి రోజు జోరుగా నామినేష న్లు దాఖలైనట్లు తెలుస్తుంది. ఒక్కో గ్రామంలో పది నుంచి 15 వరకు నామినేషన్లు దాఖలవుతున్నా ముఖ్యంగా ఇద్దరు, ముగ్గురు అభ్యర్థుల మధ్యనే తీవ్రమైన పోటీ కనిపిస్తుంది. మిగితా వారంతా డమ్మీ నామినేషన్లతో బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది.నామినేషన్ వేయవద్దంటూ బుజ్జగింపులకు దిగుతున్నారు.అయినా వెనక్కి తగ్గకపోవడంతో సెటిల్మెంట్ చేసుకుంటున్నారు. ఎంతో కొంత ఇచ్చి తమదారికి తెచ్చుకుంటున్నారు. ఎన్నికల్లో గెలిచేందుకు అభ్యర్థులు అన్నిరకాల ప్రయత్నా లు చేస్తున్నారు. ఓటర్ల మద్దతు లేక పోయినా... నామినేషన్ వేయడం.. ఆపైగా అభ్యర్థుల నుంచి ఎంతో కొంత గుంజుతూ జేబులో వేసుకుంటున్నారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగి సేంత వరకు ఎవరు బరిలో ఉంటారో? ఎవరు. తప్పుకుంటారో తెలియని పరిస్థితి ఉందని చెబుతున్నారు.

### కాల్ రికార్డింగ్ భయం

ఎన్నికల బరిలో దిగుతున్న అభ్యర్థులు సమాచారాన్ని గోప్యంగా ఉంచే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా సెలిఫోన్లో మాట్లాడేందుకు జంకుతున్నారు. ఎందుకంటే కాల్ రికార్డింగ్ చేస్తూ వైరల్ చేసే అవకాశం ఉండడంతో జాగ్రత్త పడుతున్నారు. ముఖ్య విషయా లపై అనుచరులను నేరుగా కలుస్తూ చర్చిస్తున్నారు. కొంత మంది అభ్యర్థులు తమ ప్రత్యర్థుల ఫోన్ కాల్స్ ను రహస్యంగా రికార్డ్ చేయడం, ఆ తర్వాత గ్రామ గ్రూపుల్లో వైరల్ చేస్తూ.. ఇమేజ్ ను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో ఎక్కువ మంది అభ్యర్థులు వాట్సాప్ కాల్స్ లోనే మాట్లాడేందుకు ఆసక్తిచూపుతున్నారు. ఏది పడితే అది ఫోన్ లో మాట్లాడకూడదని తమ అనుచరులను ముందే హెచ్చరిస్తున్నారు. పంచాయతీ ఎన్నికలు ముగిసేంత వరకు అప్రమత్తంగా ఉండాలంటూ అభ్యర్థులు సూచిస్తున్నారు.



## అందోలు మగ్దూం మోహియుద్దీన్ ప్రెస్ అసోసియేషన్ ఏర్పాటు

- అధ్యక్షుడు మెట్టు రమేష్
- ఉపధ్యక్షుడు జెల్ల భాగయ్య



**ఆందోల్ నవంబర్ 29 (సిరిన్యూస్) :** సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో మగ్దూం మోహియుద్దీన్ ప్రెస్ అసోసియేషన్ ను విలేకరులు ఏర్పాటు చేసుకున్నారు. ఇందుకు సంబంధించి అసోసియేషన్ కమిటీని కూడా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ప్రసిద్ధిగాంచిన ఏడుపాయల వన దుర్గామాత ఆలయంలో రిజిస్ట్రేషన్ కు సంబంధించిన పత్రాలతో ఆ యూనియన్ విలేకరులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నూతన కార్యవర్గ రమణ స్వీకారంతోపాటు నూతనంగా ఎన్నికైన కమిటీ ప్రమాణస్వీకారం ఉత్సవం అలాగే సన్మాన కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు చాపల సత్యం, నూతన అధ్యక్షులు మెట్టు రమేష్ మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని అలాగే విలేకరుల సమస్యల పరిష్కారం కోసం ఎంతటి ఉద్యమానైనా చేపడతామని వారు అన్నారు. ప్రభుత్వపరంగా అందే జర్నలిస్టుల సంక్షేమ ఫలాలను యూనియన్ సభ్యులందరికి అందే విధంగా తమ వంతు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం జర్నలిస్టులపై, గ్రామీణ ప్రాంత విలేకరులపై సమాజంలో జరుగుతున్న దాడులు గాని అక్రమ కేసులను కానీ సహించేది లేదని పేర్కొన్నారు. తమ యూనియన్ పోరాటం చేస్తుందన్నారు. విలేకరులు ఒకవైపు ప్రజా సమస్యలను మరోవైపు ప్రభుత్వ వైఫల్యాలను అందరికీ తెలిసే విధంగా వార్తలను ప్రచురించాలని సూచించారు. ప్రజలకు ఉపయోగపడని పడే విధంగా వార్తలు రాస్తూ గ్రామాల్లో ఉన్న సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే విధంగా వార్తలు ఇవ్వాలని వారు సూచించారు. త్వరలోనే జోగిపేట పట్టణంలో యూనియన్ కార్యాలయాన్ని ప్రారంభించబోతున్నామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన కమిటీ గౌరవాధ్యక్షులు చాపల సత్యం ముదిరాజ్, తో పాటు నూతన కమిటీ నూతన కమిటీ అధ్యక్షులు మెట్టు రమేష్, ఉపాధ్యక్షులు జెల్ల భాగయ్య, ప్రధాన కార్యదర్శి బేగారి దాసయ్య, సంయుక్త కార్యదర్శి మేకటి ప్రేమ్ కుమార్, కార్యదర్శి ప్రసాద్ గౌడ్, సహాయ కార్యదర్శి సుకుమార్, ప్రచార కార్యదర్శి మన్నే పోచయ్య, కోశాధికారి తమ్మలి సంగమేశ్వర్, మైనార్టీ సెల్ కార్యదర్శి షాహేద్ పాష, సలహాదారులు కూసంగి మహేష్, బుచ్చయ్య, కార్యవర్గ సభ్యులుగా మక్షుద్, ఖలీల్, నాగరాజు, దానంపల్లి సత్యం, ప్రభాకర్, మల్లేశం గౌడ్, రాజు, యాదగిరి, ప్రవీణ్ కుమార్, జయసింహ, సత్య కృష్ణ, తదితర పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

## సాయిబాన్ పేట గ్రామంలో సర్పంచ్ బరిలో సంతుల పోరు కాంగ్రెస్ వాళ్ళు

- గెలిచే సీటును చేతులారా కోల్పోతున్న కాంగ్రెస్ నాయకులు
- అంతర్గత విభేదాలతో చేజార్చుకున్న కాంగ్రెస్ పార్టీ
- కాంగ్రెస్ వాళ్లు కాంగ్రెస్ వారికి వెన్నుపోటు
- కాంగ్రెస్ నాయకులు అంతర్గత విభేదాలతో టీఆర్ఎస్‌కు మద్దతు అని ముసుకుల గుద్దిలాట



**అందోల్ నవంబర్ 29 (సిరి న్యూస్) :** అందోల్ మండలం సాయిబాన్ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ బరిలో కాంగ్రెస్ వాళ్లు కాంగ్రెస్ వాళ్లకే వెన్నుపోటు పొడుస్తున్నారు. కష్టపడ్డా నాయకునికి మద్దతు తెలుపుతామని బయట చెప్తారు, లోకులు కపట ప్రేమను చూపిస్తున్నారు. స్థానికంగా అభివృద్ధి ఎవరు చేశారో చూడాలి కానీ ఇక్కడ మాత్రం కాంగ్రెస్ పార్టీలో సముతుల పోరు నడిచినట్టు కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్నారు. అంటే వ్యక్తిగత విభేదాల వలనే ఇలా చేస్తున్నారని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మేము ఓటు ఎవరికి వేయాలి అనేది అయోమయంలో గ్రామ ప్రజల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## హనుమాన్ మందిరం హుండీ లెక్కింపు

- ఆలయ కమిటీ అధ్యక్షులు నాగారం శ్రీనివాస్



**సదాశివపేట.నవంబర్ 29. (సిరి న్యూస్) :** లోపలి కోట శ్రీ హనుమాన్ మందిరంలో శనివారం నాడు ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగారం శ్రీనివాస్, ఎండోమెంట్ ఆఫీసర్లు శ్రీనివాస్, ఈవో శివ రుద్రప్ప ఆధ్వర్యంలో హుండీ లోని ఆదాయాన్ని లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ 2023 సెప్టెంబర్ నాటి నుండి నేటి వరకు ఆదాయం ఒక లక్ష 14 వేల 788 రూపాయలు ఆదాయం మందిరంకు రావడం జరిగిందని తెలిపారు. హుండీ ఆదాయం దేవదాయ శాఖ ద్వారా ఆలయ అభివృద్ధి కోసమై విడుతలవారీగా వాడుకోవడం జరుగుతుందని తెలిపారు. పోల మనోహర్, గాజుల అశోక్, జయరాం మనోహర్, బాలరాజు, పూజారి చంద్రశేఖర్, ప్రసాద్, కన్నా, రాంచరణ్, శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు.

## నందికంది ఆలయ నిర్మాణ వైభవాన్ని ఆస్వాదించిన గీతం ఆర్కిటెక్చర్

- విద్యార్థులకు నక్షత్ర ఆకారపు లేఅవుట్, నిష్పత్తులు, క్లిష్టమైన శిల్పాల అధ్యయనం







**పటాన్ చెరు నవంబర్ 29, (సిరి న్యూస్) :** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ మొదటి సంవత్సరం విద్యార్థులు సంగారెడ్డి జిల్లాలోని చారిత్రాత్మక నందికంది ఆలయానికి స్కెచింగ్ విహార యాత్ర చేసి, దాని నిర్మాణ వైభవాన్ని ఆస్వాదించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు శ్రుతి గవాలి, సందీప్ కాసిన మార్గదర్శకత్వంలో, విద్యార్థులు ఆలయ నక్షత్ర ఆకారపు లేఅవుట్, దాని నిష్పత్తులు, క్లిష్టమైన శిల్పాలను అధ్యయనం చేశారు. ఆచరణాత్మక స్కెచింగ్ ద్వారా డిజైన్ అంశాలను నిశితంగా పరిశీలించడానికి, అర్థం చేసుకోవడానికి, డాక్యుమెంటు చేయడానికి వారిని ప్రోత్సహించారు. ఇది దృశ్య, జ్ఞాపకశక్తిని పదును పెట్టడంతో పాటు, డిజైన్ సున్నితత్వాన్ని బలోపేతం చేసేందుకు దోహదపడింది. విలక్షణమైన రేఖాగణితం, అద్భుతమైన రాతి నైపుణ్యానికి ప్రసిద్ధి చెందిన నందికంది ఆలయం, సాంప్రదాయ భారతీయ వాస్తు శిల్పంలో రూపం, నిర్మాణం, అలంకారాల సామరస్యాన్ని అర్థం చేసుకోవడానికి స్ఫూర్తిదాయకమైన అభ్యాస వాతావరణంగా తోడ్పడింది. ఈ సందర్శన యువ వాస్తుశిల్పులలో అనుభవపూర్వక అభ్యాసంతో పాటు, వారసత్వ కట్టడాల గొప్పతనాన్ని తెలుసుకోవడానికి ఉపకరించింది. ఇటువంటి క్షేత్ర సందర్శనలు సాంకేతిక సామర్థ్యాన్ని పెంపొందించడమే గాక, భారతదేశ సాంస్కృతిక వారసత్వం పట్ల లోతైన అవగాహన, అపేక్షలను పెంపొందిస్తాయని అధ్యాపక సమన్వయకర్తలు అభిప్రాయపడ్డారు. నిర్మాణ సారాన్ని సంగ్రహించగల సామర్థ్యానికి నిదర్శనంగా విద్యార్థుల స్కెచ్ లు నిలవడమే గాక, తరగతి గది భావనలను వాస్తవ ప్రపంచ అన్వేషణతో అనుసంధానించాయి.

## విద్యార్థులకు బహుమతి ప్రదానం



**పటాన్ చెరు నవంబర్ 29, (సిరి న్యూస్) :** 76 వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26వ తేదీన పటాన్ చెరు పట్టణంలోని 18 ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల్లో రాజ్యాంగంపై అవగాహన పెంపొందించేందుకు ఎం డీ ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో రెండు వేలకుపైగా విద్యార్థులు పాల్గొన్నారు. విభిన్న పాఠశాలల నుండి ఎంపికైన 180 మంది ప్రతిభావంతులైన విజేతలకు ఈ రోజు పటాన్ చెరు జేపీ లయన్స్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో బహుమతులు ప్రదానం చేశారు. అదే సందర్భంలో రాజ్యాంగం, పౌర హక్కులు బాధ్యతల పై అవగాహన సదస్సును కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యువజన సంఘాల సమితి అధ్యక్షుడు కూన వేణు, సంగారెడ్డి జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీరాములు, పటాన్ చెరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వినాయక రెడ్డి, షెడ్యూల్ కులాల పరిరక్షణ సమితి నాయకులు రుద్రారం శంకర్, సిపిఐ నాయకులు ప్రకాశ్ రావు, పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రి ఆర్.ఎం.ఓ ప్రవీణ, రిటైర్డ్ హెడ్మాస్టర్ అడ్వకేట్ మామిళ్ల కిషన్ కుమార్, ఉపాధ్యాయులు సాయి తేజ, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, అడ్వకేట్ విజయ్ కుమార్, మహేష్, రిటైర్డ్ ఆర్మీ ఎన్.ఎస్.జి కమాండో మున్నా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో రాజ్యాంగ విలువలు, హక్కులు, బాధ్యతల పై అవగాహన పెంపొందించడం ద్వారా భవిష్యత్‌లో బాధ్యతగల పౌరులను తీర్చిదిద్దడం మా ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# జోగిపేట ఆక్స్ ఫర్డ్ హైస్కూల్‌లో ఫీజుల మోత




- ఫీజు కట్టకుండా ఈ స్కూలుకు రావద్దని కరస్పాండెంట్ వేణు డిమాండ్
- ఇలాంటి స్కూల్ టీచర్ ను వేణును తొలగించాలని తల్లిదండ్రులు ఆవేదన

**అందోల్ నవంబర్ 29 (సిరిన్యూస్) :** అందోల్ జోగిపేట మున్సిపాలి పరిధిలో ఉన్న ఆక్స్ఫర్డ్ హైస్కూల్ మేనేజ్మెంట్ వేణు ఈ స్కూల్ ఫీజులు కట్టకుండా స్కూలుకు రావద్దని ఫీజులు కట్టని విద్యార్థులకు స్కూల్ బయటా నిలబెట్టడం, విద్యార్థులకు స్కూల్ లో గోడ కుర్చీలు వేయడం ఇంత దారుణంగా వేణు అనే స్కూల్ కరస్పాండెంట్ విద్యార్థులపై చాలా ఇబ్బందులు పెడుతున్నాడు, ఫీజులు కడుతనే ఈ స్కూల్కు రావాలి, లేకుంటే మీరు ఈ స్కూల్ కు రావద్దని స్కూల్ విద్యార్థులకు తలనొప్పిగా కరస్పాండెంట్ వేణు మారాడు. విద్యార్థులకు వేణు ఫీజుల కోసం చెప్పడంతో విద్యార్థులు తమ తల్లిదండ్రులకు తెలియజేశారు, అయినా వారి తల్లిదండ్రులు టైము ఇవ్వమని వేణు ఆడిగిన వేణు ఒప్పుకోవడం లేదు. మీరు రావద్దు నా ఇష్టం ఉన్నట్టు నేను స్కూల్ నడుపుతా అని ఆయన విద్యార్థి తల్లిదండ్రులతో ఆగ్రామ్ వ్యక్తం చేస్తున్నాడు. ఇలాంటి అరాచకమైన ఆక్స్ఫర్డ్ స్కూల్ మేనేజ్మెంట్ వేణును వెంబడే తొలగించాలని తల్లిదండ్రులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఇలా మాట్లాడడానికి వేణు వెనకాల ఎవరు ఉన్నారు అనే ఆలోచన తల్లిదండ్రులు భయ భ్రాంతులకు గురవుతున్నారు, అధికారుల, రాజకీయ నాయకుల విద్యార్థులకు ఇబ్బంది పెట్టడం వల్ల ఎవరికి ఏం వస్తదనే తల్లిదండ్రులు ఇబ్బంది పడ్డారు, ఎలాగైనా విద్యార్థులను హింసించే వారిని వెంటనే తొలగించాలని విద్యార్థి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఒకవేళ చేయని యెడల జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని విద్యార్థి తల్లిదండ్రులు అంటున్నారు.

# బీఆర్ఎస్ మండల అధ్యక్షునిగా శేఖర్ గౌడ్



**మనోహరాబాద్, నవంబర్ 29. సిరి న్యూస్) :** మనోహరాబాద్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా సీనియర్ నాయకుడు ఇమాంపురం శేఖర్ గౌడ్ ను పార్టీ అధిష్టానం నియమించింది. శనివారం మండల కేంద్రమైన మనోహరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర మాజీ ఎఫ్ డి సి చైర్మన్, గజ్వేల్ నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి శేఖర్ గౌడ్ కు పార్టీ అధ్యక్షునిగా నియమించి సన్మానించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఆదేశాలతో మండల పార్టీ అధ్యక్షున్ని ఎన్నుకున్నామన్నారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మనోహరాబాద్ నూతన మండలంగా ప్రకటించడం జరిగిందన్నారు. అలాగే నూతనంగా ఏర్పడ్డ మనోహరాబాద్ మండలాన్ని అన్ని రంగాలలో అన్ని హక్కులతో అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్ దే అన్నారు. సర్పంచ్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుస్తారని అన్ని స్థానాలను టిఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని ఆయన తెలిపారు. ప్రజలందరూ టిఆర్ఎస్ వెంటే ఉన్నారని, కేవలం అధికారం కోసం కొంతమంది నాయకులు మాత్రమే కాంగ్రెస్ పార్టీలోకి పోయారని తెలిపారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయడం లేదని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని రోజు రోజుకు రోజుకు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. తాను గత 20 సంవత్సరాల నుండి టిఆర్ఎస్ పార్టీలో సామాన్య కార్యకర్తగా ఉండి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసినందుకు ఈ అధ్యక్ష పదవి దక్కిందని శేఖర్ కూడా తెలిపారు. మండలంలో పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూల అర్జున్, మాధవరెడ్డి, బిక్షపతి, రేణు కుమార్, ఉదయ్ రంజన్ గౌడ్, వెంకటేశ్వర్లు, కుంట రాజు, బాలేష్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన తల్లి కూతురు

**నర్సాపూర్ నవంబర్ 29 (సిరి న్యూస్)** :తల్లి కూతురు తప్పిపోయిన సంఘటన నర్సాపూర్ మండలం వసురాం తాండలో జరిగింది వివరాల్లోకి వెళుతే శుక్రవారం ఉదయం దేవావత్ కావేరి (22) కి ఛాతిలో నొప్పి రావడంతో తన భర్త రాము నర్సాపూర్ ఆసుపత్రిలో వైద్యం చేయించి మందులు ఇప్పించి భార్య కావేరి కూతురు దేవావత్ బావన (2) ను ఇంటికి వెళ్ళమని ఆటో ఎక్కించారు. రాము ఆటోడ్రైవర్ కావడంతో కిరాయి పని మీద ఆటో తీసుకొని హైదరాబాదుకు వెళ్లారు సాయంత్రం ఇంటికి ఫోన్ చేయగా భార్య కూతురు ఇంటికి రాలేదు అని చెప్పారు వెంటనే నర్సాపూర్ కి వచ్చి చుట్టుపక్కల,బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభించలేదు భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు..



# వంటేరు ప్రతాపరెడ్డి నమ్మిన బంటు కాంగ్రెస్ లో చేరిక



**మనోహరాబాద్, నవంబర్ 29. సిరి న్యూస్) :** మాజీ ఎఫ్డిసి చైర్మన్, గజ్వేల్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డికి నమ్మిన బంటు, కుడి భుజంగా ఉన్న మండల తాజా మాజీ ఎంపీపీ పురం నవనీత తో పాటు ఆమె భర్త పురం రవికుమార్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ తూముకుంట నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత కొన్ని ఏళ్ల నుండి వంటేరు ప్రతాప్ రెడ్డి శిష్యునిగా ఉంటూ ఆయన ఏ పార్టీలో చేరితే ఆ పార్టీలో చేరి కీలకంగా పనిచేశాడు పురం రవికుమార్. ప్రస్తుతం రాజకీయాలు మారుతుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన అనుచరులు తెలిపారు. కాలకల్ సర్పంచ్ గా జనరల్ మహిళ స్థానం కేటాయించడం వల్ల సర్పంచ్ కోసం పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పలువురు తెలిపారు. నాయకులు విట్టల్ రెడ్డి, వెంకటేశం, గోపాల్ ముదిరాజ్, శ్రీనివాస్, డి.ఎన్. రాజు, సత్యనారాయణ, రమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కాలకల్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా నవ్య నాగరాజు గౌడ్



**మనోహరాబాద్, నవంబర్ 29. సిరి న్యూస్) :**మండలంలోని కాళ్లకల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి మద్దూరి నవ్య నాగరాజు గౌడ్ ను ఆ పార్టీ నాయకులు ప్రకటించారు. మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక సమావేశం నిర్వహించుకొని నవ్య నాగరాజు గౌడ్ ను సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉండడానికి వారు ప్రకటించారు. పార్టీలో నాయకులను, కార్యకర్తలను కలుపుపోయి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు నవ్య నాగరాజ్ కూడా తెలిపారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ ను కలసిన డైరెక్టర్లు



**చేగుంట నవంబర్ 29, (సిరి న్యూస్) :** నూతనంగా నియమితులైన చేగుంట ఎఎంసి మార్కెట్ చైర్మెన్ తాడేం వెంగళరావు ను మర్యాదపూర్వకంగా కలిస శాల్వతో సన్మానించిన డైరెక్టర్ లు ఈకార్యక్రమం డైరెక్టర్లు మొహమ్మద్ ముజామిల్, అన్నం ఆంజనేయులు, కాషా బోయిన శ్రీనివాస్ ఫకీర్ నాయక్,దొంతిరెడ్డ్ బల్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..

# నేటి నుంచే నామినేషన్ల స్వీకరణ



**నార్సింగి, నవంబర్ 29 (సిరి న్యూస్) :** సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యుల పదవుల కోసం పోటీ చేసే అభ్యర్థుల నుంచి ఈ నెల 30 తేదీ ఆదివారం నుంచి డిసెంబర్ 2 న మంగళవారం సా. 5 గం. వరకు నామినేషన్ లు స్వీకరిస్తామని ఎంపీడీఓ వంగా ప్రీతీ రెడ్డి తెలిపారు. 3 న బుధవారం నామినేషన్ పత్రాల పరిశీలన జరిపి అభ్యర్థుల జాబితాను అదే రోజు సా. 5 గం తర్వాత ప్రకటిస్తామని అన్నారు. అభ్యర్థుల పై ఫిర్యాదు చేయడానికి 4 న గురువారం సా. ఐదు గం వరకు, నామినేషన్ విత్ డ్రా (వాపసు) తీసుకోవడానికి 6 న శనివారం మధ్యాహ్నం 3 గం వరకు సమయం ఉంటుందని వివరించారు. పోటీలో నిలిచిన అభ్యర్థుల చివరి జాబితాను 6 న శనివారం 3 గం అనంతరం వెలువరిస్తామని అన్నారు. పోలింగ్ 14 ఆదివారం నాడు ఉ. 7 గం నుంచి మధ్యాహ్నం 1 గం వరకు నిర్వహించి, ఓట్ల లెక్కింపు మధ్యాహ్నం 2 గం నుంచి మొదలు పెట్టి ఎన్నికల ఫలితాలను వెల్లడిస్తామని తెలిపారు. మండల వ్యాప్తంగా 9 గ్రామ పంచాయతీలు, 80 వార్డులకు గాను 8631 మహిళా ఓటర్లు ఉండగా పురుషులు 8355 ఓటర్లు ఉన్నారని, మొత్తం మీద మండల వ్యాప్తంగా 16986 ఓటర్లు ఎన్నికలలో కల్పించిన రిజర్వేషన్ల ప్రకారం 4 మహిళా, 5 పురుష సర్పంచులు, 32 మహిళా, 48 పురుష వార్డు సభ్యుల స్థానాల అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్ణయిస్తారని అన్నారు. పోటీ చేయదలచుకున్న అభ్యర్థులు తప్పనిసరిగా బ్యాంకు లో లేదా పోస్ట్ ఆఫీస్ లో నూతన ఖాత తెరవాలని, ఎన్నికల లావాదేవీలు అదే ఖాతా గుండా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల అనంతరం అభ్యర్థి చేసిన ఖర్చుల వివరాలను సమర్పించాలని, లేకపోతే ఎన్నికల్లో గెలుపొందినా వారి ఎన్నిక చెల్లదని, అభ్యర్థిత్వాన్ని రద్దు చేస్తారని పేర్కొన్నారు. ఎన్నికల శాఖ ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చుల పై పరిమితిని విధించిందని, ఐదు వేల లోపు జనాభా ఉన్న

- **పోటీ చేసే అభ్యర్థులకు ఎంపీడీఓ నిర్దేశాలు**

గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థి 1.5 లక్షలు, వార్డు సభ్యుడి అభ్యర్థి 30 వేలు, జనాభా ఐదు వేలు దాటితే సర్పంచ్ 2.5 లక్షలు, వార్డు సభ్యుడు 50 వేలకు మించి ఖర్చు చేయకూడదని అన్నారు. ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో ఇబ్బందులు, అవాంతరాలు కలగకుండా క్లస్టర్ వారీగా 4 కౌంటర్లను, ఒక హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశామని అన్నారు. ఒకటవ కౌంటర్ లో నర్సంపల్లి, పెద్ద తండా, భీం రావు పల్లి వారి, రెండవ కౌంటర్ లో నార్సింగి, శంఖాపూర్ తాండా వారి, మూడవ కౌంటర్ లో వల్లూరు, శంఖాపూర్ వారి, నాల్గవ కౌంటర్ లో శేరిపల్లి, జప్తి శివునూరు వారి నామినేషన్ పత్రాలను స్వీకరిస్తామని తెలిపారు. నామినేషన్ నింపడం లో అభ్యర్థులకు ఏమైనా సందేహాలు, ఇబ్బందులు ఉంటే సిబ్బందితో నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా జరగడానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని, ఎన్నికలు శాంతి యుతంగా, సజావుగా నిర్వహించడానికి నాయకులు, ప్రజలు సహకరించాలని ఎంపీడీఓ వంగా ప్రీతీ రెడ్డి కోరారు.

# మాజీ కౌన్సిలర్ ఇంట్లో అయ్యప్ప పూజ

**తూప్రాన్ నవంబర్ 29 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు పడాల పల్లి గ్రామంలో శనివారం రోజు అయ్యప్ప పూజా కార్యక్రమం నిర్వహించిన మాజీ కౌన్సిలర్ అరుణ వెంకట్ గౌడ్ అయ్యప్ప భక్తుడు 200 మంది అయ్యప్ప స్వాములతో పూజా కార్యక్రమం నిర్వహించారు తూప్రాన్ అయ్యప్ప దేవస్థానం గురు స్వాములు అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప స్వాములకు స్వామి పాదం కార్యక్రమం నిర్వహించె క్రమంలో స్వామి చరనం అయ్యప్ప శరణం స్వామి పాదం అయ్యప్ప పాదం పలుకుతూ ఆశీర్వచనాలు అందించిన అయ్యప్ప స్వాములు గ్రామస్తులకు తీర్థప్రసాదాలు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు గురు స్వాములు మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష నవంబర్ నెల కార్తీకమాసంలో అయ్యప్ప దీక్ష ప్రారంభించి జనవరి నెల సంక్రాంతి రోజు అయ్యప్ప మకర జ్యోతి దర్శనం తరువాత పుణ్యక్షేత్రాల దర్శనం ముగించుకొని విరమణ కార్యక్రమాలు జరుగుతాయని అదేవిధంగా



అయ్యప్ప భక్తులు ఉదయం ఐదు గంటల నుండి స్నానం ఆచరించి అయ్యప్ప దీక్షలు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు 41 రోజులు మండల దీక్ష నిర్వహించి ఒక పూట భోజనం సాయంత్రం వేళ అల్పాహారం చేస్తూ కటికనేలపైన నిద్రిస్తూ దీక్ష భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పూజా కార్యక్రమాలు పడిపూజ గణపతి హోమం సుబ్రహ్మణ్య స్వామి పూజా కార్యక్రమాలు ప్రతిరోజు తూప్రాన్ శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప టెంపుల్ లో నిర్వహిస్తామని అయ్యప్ప స్వాములకు గుడి ప్రాంగణంలోనే దీక్ష కాలము లో ఉన్న రోజులు ఉండేలా వసతి కూడా ఉన్నదని గురు స్వాములు తెలిపారు పూజా కార్యక్రమంలో పాల్గొన్న తూప్రాన్ మున్సిపల్ మాజీ చైర్మన్ రవీందర్ గౌడ్ గీత స్కూల్ కరస్పాండెంట్ రామాంజనేయులు అయ్యప్ప గుడి గురుస్వాములు శ్రీనివాస్ గౌడ్ కిష్టారెడ్డి వెంకట్ రెడ్డి భగవాన్ రెడ్డి సంగారెడ్డి వెంకట్ గౌడ్ సత్యనారాయణ గౌడ్ నాగేష్ రవి గౌడ్ రవీందర్ రెడ్డి వీరేశం అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు

# స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

**గజ్వెల్ నవంబర్ 29 (సిరి న్యూస్)** జగదేవపూర్ గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా రాచకొండ హరీష్ నామినేషన్ దాఖలు చేశారు, శనివారం నాడు జగదేవపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు తన నామినేషన్ పత్రాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు



## ముగిసిన మొదటి విడత నామినేషన్ పరంపర



**పెద్ద శంకరంపేట నవంబర్ 29 సిరి న్యూస్) :** పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో గల గ్రామాలు శనివారం నాడు సర్పంచ్.. వార్డ్ నెంబర్స్. నామినేషన్ లకు ఆఖరి తేదీ కావడంతో నామినేషన్ వేయడానికి సర్పంచ్ అభ్యర్థులు దాదాపు 40 మంది.. వార్డ్ నెంబర్స్ దాదాపు 350 మంది పోటీకి నామినేషన్ వేశారు. పూర్తి వివరాలు ఇంకా తెలియవలసి ఉంది.. కొన్ని గ్రామాల్లో ఏకగ్రీవం ఎన్నిక కూడా జరుగుతోంది.

## భార్య రాలేదన్న మనస్థాపంతో భర్త ఆత్మహత్య



**తూప్రాన్ నవంబర్ 29 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ పరిధి గాంధీనగర్ వీధిలో ఉంటున్న సుధీర్ అనే వ్యక్తి శుక్రవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు కొంతకాలంగా అతని భార్య రావడం లేదని మనస్థాపానికి గురై తన చిన్నమ్మకు రాత్రి సుమారు 12 గంటల ప్రాంతంలో పోన్ చేసి చని పోతానని నాకు జీవితం పైన విరక్తి చెందిందని ఫోన్ చేయడంతో తన ఇంటి వద్దకు వెళ్లి సరికి ఇంట్లో ఉన్న ఫ్యాన్ కు చున్నీతో ఉరివేసుకొని వేలాడుతూ కనిపించడంతో భయంతో అరవగా చుట్టుపక్కల వారి సహాయంతో కిందకి దింపి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా డ్యూటీలో ఉన్న డాక్టర్ పరిశీలించగా సుధీర్ అప్పటికే మరణించాడని తెలపడంతో ఒంటరి జీవితం భరించలేక జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడని తన చిన్నమ్మ కల్పన పోలీస్ కంప్లైంట్ లో తెలిపారు..

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా అధికారి



**అల్లాదుర్గం★సిరి న్యూస్ ( నవంబర్ 29) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా శనివారం నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఎక్స్పెండిచర్ అబ్జర్వేషన్ అధికారి జిల్ఫీ ఆయన మాట్లాడుతూ నామినేషన్ల సరళి అధికారులకు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ వేసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండాచూడాలన్నారు. ఆయన వెంట తహసిల్దార్ మల్లయ్య ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఎన్నికల నామినేషన్ల భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్ఐ శంకర్ తన సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.

## అట్టహాసంగా ముగిసిన నామినేషన్ల పర్వం



**అల్లాదుర్గం★సిరి న్యూస్ ( నవంబర్ 29) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో చివరి రోజు శనివారం ఉదయం 10:30 నుండి సాయంత్రం వరకు అట్టహాసంగా ముగిసిన నామినేషన్ల పర్వం మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మండల పరిషత్ ప్రాంగణమంతా జనాలతో కిక్కేసిపోయింది సాయంత్రం ఐదు గంటల తర్వాత లైన్లో ఉన్న అభ్యర్థులకు అధికారులు టోకెన్లు ఇచ్చి వారి నామినేషన్ పత్రాలు స్వీకరించారు.





## ప్రతిభ, దృఢ సంకల్పం ముందు

# వైకల్యం అల్పమైనది

▪ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్ నవంబర్ 29 (సిరిన్యూస్) :** ప్రతిభ, దృఢ సంకల్పం ముందు వైకల్యం అల్పమైనదిగా కనిపిస్తుందని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. డిసెంబర్ 3న జరుపుకునే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కేంద్రంలోని స్టేడియంలో ఏర్పాటుచేసిన దివ్యాంగుల పిల్లల కోసం నిర్వహించిన క్రీడా పోటీని అదనపు కలెక్టర్ నగేష్ జెండాతో ప్రారంభించారు. వివిధ వైకల్యం కలిగిన దివ్యాంగులు ఉత్సాహంగా క్రీడలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకల్యం శరీరానికి, మనసుకు సంబంధించినది కావచ్చు, కానీ హృదయానికి సంబంధించినది కాదని అన్నారు. దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించి ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. పరుగు పందెం, షార్ట్ ఫుట్, చెస్, జావెలిన్ త్రో క్యారమ్ , క్రీడలు నిర్వహిస్తున్నామని సత్తా చాటిన వారికి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజు వారి ప్రతిభను గుర్తించి బహుమతి ప్రధానం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి, మెదక్ సిడిపిఓ స్వరూప, సంక్షేమ శాఖ సిబ్బంది,దివ్యాంగుల సంక్షేమ శాఖ యూనియన్ నాయకులు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీలపై కాంగ్రెస్ కపట ప్రేమ

**వెల్దుర్తి నవంబర్ 29,( సిరి న్యూస్):** మండలంలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చెయ్యిచూపించింది, మండలంలో పంచాయతీలకు ప్రకటించిన రిజర్వేషన్లతో బీసీ వర్గాలు మండిపడుతున్నాయి. మండలంలో బీసీ లకు పంచాయతీ లలో గతంలో కంటే తక్కు వ స్థానాల కేటాయింపుపై. బీసీ వర్గాలపై సముచితమైన గౌరవ స్థానాన్ని కల్పించాలని సమాజంలో వారికి మరిన్ని పదవులు కల్పించాలని తద్వారా భవిష్యత్తులో బీసీ వర్గాల రాజ్యమేలేందుకు ప్రతిష్టాత్మకంగా ప్రజా ప్రభుత్వం 42 శాతం బీసీ వర్గాలకు రిజర్వేషన్ సౌకర్యాలను తీసుకువచ్చేందుకు శాసనసభలో చట్ట బద్దతను కల్పించా రు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు చట్టబద్ధతను కల్పించాలని ప్రజా ప్రభుత్వం భావించింది. ప్రజా ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై రాష్ట్రమంతటా బీసీ వర్గాలు సంబరాలు చేసుకున్నారు. దీనిపై హైకోర్టులో పెండింగ్లో ఉండడంతో స్థానిక సంస్థల ఎన్నికలలో పాత రిజర్వేషన్ ప్రకారమే బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించారు. దీంతో మండ లంలో బీసీలకు గతంలో కంటే తక్కువ స్థానాలను గ్రామపంచాయతీ లో కేటాయించగా ఈసారి జరిగే ఎన్నికలలో ఆరు గ్రామపంచాయతీలకే బీసీ వర్గాలకు కేటాయించారు. దీనితో అధికారపక్షం బీసీ వర్గా లకు అన్యాయం చేసిందని మండల బీసీ వర్గాలు మండిపడుతున్నాయి. ప్రజా ప్రభు త్వం బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు ఈ స్థానిక ఎన్నికల నుంచే అమలు చేస్తా మని దీనిపై చట్టబద్ధత కల్పిస్తామని బీసీ వర్గాలకు సమాజంలో సముచిత స్థానాన్ని కల్పించి వారిని గౌరవించే విధంగా భవిష్యత్తులో బీసీలు రాజ్యమేలాలని సంకల్పించి చట్టబద్ధతను కల్పించేందుకు బిసి బిల్లును ప్రవేశపెట్టింది. అయితే ఈ బిల్లుపై బీసీ వ ర్గాలు సంబరాలు చేసుకున్నారు. దీనిపై హైకోర్టులో పెండింగ్లో ఉండడంతో రాష్ట్ర మంతటా స్థానిక ఎన్నికల్లో బీసీలకు అన్యా యం చేసినట్లు అయింది. వెల్దుర్తి మండల స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎప్పటినుంచో సర్పంచి పదవులకు పోటీ చేయాలని ఆశతో ఆశావాహులు నిరీక్షిస్తున్నారు. పదవులను నమ్ముకున్న బీసీ వర్గాల నాయకులు ఇప్పుడు ప్రకటించిన రిజర్వేషన్లు అమలుతో తమ భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లిందని ఎలా ముందుకు పోవాలో తెలియడం లేదని వాపోతున్నారు. గత అభివృద్ధి పనులలో గ్రామాలను అంటిపెట్టుకొని తమకే ఈ స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం అధిష్టానం కల్పిస్తుందని వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. అయితే మండలంలో బీసీలకు ప్రకటించిన ఆరు గ్రామాలే ఉండడంతో పదవులను నమ్ముకున్న వారి ఆశలు అడియాశలు అయ్యాయి.మండలంలో గతంలో బీసీలకు ఎక్కువ స్థానాలను కేటాయించగా ఈసారి జరిగే పంచాయతీ ఎన్నికల్లో ఆరు స్థానాలు కేటాయించడం జరిగింది. దీనితో తమ భవిష్యత్తు ఏంటని వారికి వారే ప్రశ్నించుకుంటూ దిగులు చెందుతున్నారు.

మండలంలో వచ్చిన ఆరు గ్రామ పంచాయతీ స్థానాలకు అధిష్టానం టికెట్ ఎవరికి ఇస్తుందో అదృష్టం ఎవరిని వరిస్తుందో అని చర్చించుకుంటున్నారు



# హనుమాన్ ఆలయాలలో ప్రత్యేక పూజలు అన్నదానం



- ఆలయాల్లో చందన అలంకరణ, పంచామృత అభిషేకం
- భక్తి మార్గంతో మనసు ప్రశాంతత
- భగవత్ కార్యం లో భాగ స్వాములు కావాలి
- దేశాయిపేట మెట్టు రాములు శర్మ



**కౌడిపల్లి నవంబర్ 29 ( సిరి న్యూస్):** మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శని వారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్ధప్రసాలను అందించారు. ముప్పిడి శ్రీనివాస్ గౌడ్,కుటుంబ సభ్యులు ఎన్నారై లండన్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామానికి చెందిన ఐకెపి ధాన్యం కొనుగోలుదారుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ వీర హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. చిన్న శంకరయ్య, లక్ష్మి సదాశివనగర్ రంగంపేట సుగుణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, భక్తులు, గ్రామస్తులు, పాల్గొన్నారు

# ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్నికల సన్నాహక సమావేశం



**నార్సింగి, నవంబర్ 29 (సిరి న్యూస్) :** త్వరలో జరగబోయే సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నేపథ్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తో ఆర్డీఓ జయచంద్ర రెడ్డి సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు పలు సూచనలు చేశారు. నామినేషన్ పత్రాల పై అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేస్తూ అన్ని విధాలుగా సహకరించాలని అన్నారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగడానికి క్లస్టర్ వారిగా ఏర్పాటు చేసిన కౌంటర్లలో పత్రాలను స్వీకరించాలని అన్నారు. పోలింగ్ బూత్ లలో ఓటర్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, వయసు పై బడిన వారు, దివ్యంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించడానికి, ఎలాంటి అవాంఛనీయ, అసాంఘిక సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలు శాంతి పూర్వకంగా నిర్వహించడానికి నాయకులు, ప్రజలు తమ వంతు సహకారం అందించాలని ఆర్డీఓ జయచంద్రా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వంగా ప్రీతీ రెడ్డి, తహసీల్దార్ గ్రేస్ బాయి, ఎంపీఓ సయీద్, ఆర్.ఐ శ్రీధర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు..

# నాటేది నరికేందుకేనా.. వాల్టాకు తూట్లు

- ఈ అధికారిపై చర్యలు తీసుకునేది ఎవరు



**ఝరాసంగం నవంబర్ 29 సిరి న్యూస్ :** పర్యావరణ పరిరక్షణకు చెట్లు ఎంతో దోహబడతాయి అని అధికారులు ఓవైపు చెబుతుంటే. దీనికి వ్యతిరేకంగా ఝరాసంగం తహసీల్దార్ అంతా నా ఇష్టం అనే ధోరణి లో వెళ్ళుతూ చెట్లను దగ్గరుండి మరీ తొలగించాడు. ఈ విషయము ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండల కేంద్రమైన ఝరాసంగం లోని తహశీల్దార్ కార్యాలయం పక్కన ఉన్న చెట్లను నరికి వేయడంతో ఆయా గ్రామాల నుంచి పలు పనుల నిమిత్తం కార్యలయానికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కార్యాలయం పక్కన చెట్లు ఉండడం వల్ల రిజిస్ట్రేషన్లకు వచ్చే భూ విక్రయ దారులు, కొనుగోలుదారులకు ఎంతో నీడను ఇచ్చేవి. దీనివల్ల ఎండ నుంచి ఉపశమనం పొందేవారు. చెట్లను నరుకుతే చర్యలు తీసుకోవలసిన తహసిల్దారే ఈ విధంగా వ్యవహరిస్తే ఎట్లా అని పలువురు పెదివి విరుచుకుంటున్నారు. చెట్లను నరికే సమయంలో పలువురు తహశీల్దార్ కు ఇవి నరకడం వల్ల ఇబ్బంది అవుతుంది సార్ అని తెలియజేసిన తన ఇష్టం అంటూ పలువురు పట్ల వివరించి నట్లు తెలుస్తుంది. ఈ అధికారిపై జిల్లా ఉన్నంత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు



# ఎన్నికల సన్నాహక సమావేశం



**చేగుంట నవంబర్ 29 (సిరి న్యూస్) :** త్వరలో జరగబోయే సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నేపథ్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తో ఆర్డీఓ జయచంద్ర రెడ్డి సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు పలు సూచనలు చేశారు. నామినేషన్ పత్రాల పై అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేస్తూ అన్ని విధాలుగా సహకరించాలని అన్నారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగడానికి క్లస్టర్ వారిగా ఏర్పాటు చేసిన కౌంటర్లలో పత్రాలను స్వీకరించాలని అన్నారు. పోలింగ్ బూత్ లలో ఓటర్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, వయసు పై బడిన వారు, దివ్యంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించడానికి, ఎలాంటి అవాంఛనీయ, అసాంఘిక సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలు శాంతి పూర్వకంగా నిర్వహించడానికి నాయకులు, ప్రజలు తమ వంతు సహకారం అందించాలని ఆర్డీఓ జయచంద్రా రెడ్డి అన్నారు. ఎంపీడీఓ చిన్న రెడ్డి తహసీల్దార్ శివప్రసాద్ , ఆర్.ఐ, వివిధ గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నిండా ముంచిన రెయిన్‌బో రియల్ సంస్థ

- హెచ్ఎండీఏ వెంచర్ కానీ ప్రభుత్వ స్థలంలో 42 విల్లాలు
- పది ఏళ్ల తర్వాత వెలుగులోకి వచ్చిన భారీ మోసం
- లక్షల ఇఎంఐలు కడుతూన్న తమకు చావే శరణ్యమని లబోదిబోమంటున్న బాధితులు




**అమీన్ పూర్ నవంబర్ 29 (సిరిన్యూస్) :** అమీన్ పూర్ మున్సిపల్ పరిధి కిష్టారెడ్డిపేట గ్రామంలోని రెయిన్బో విడోస్ కాలనీలో భారీ మోసం బట్టబయలైంది, హెచ్ఎండిఏ వెంచర్ అని అనుమతి పత్రాలు అన్ని ఉన్నాయి కదా అని చూసి కోట్లు పెట్టి ఇల్లు కొనుక్కుంటే తీరా ఆ ఇల్లు ప్రభుత్వ స్థలంలో నిర్మించి తమకు అంట కట్టారని విల్లా యజమానులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు, వారు జీవితకాలం పొదుపు చేసి నెలనెలా లక్షల ఇఎంఐలు చెల్లిస్తూ విల్లా కొనుగోలు చేసినప్పటికీ నిర్మాణదారులు వెంకట నరసింహ, ప్రస్తుత కందుకూరి ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వర రావు వారి సమీప బంధువు ఇంటూరి ప్రసాద్ కలిసి మమ్మల్ని నిండా ముంచారని మీడియా ముఖంగా కన్నీరుమున్నీరు అవుతున్న విల్లా యజమానులు. 2018 వ సంవత్సరం కిష్టారెడ్డిపేట గ్రామంలో సుమారు 27 ఎకరాల విస్తీర్ణంలో హెచ్ఎండిఏ అనుమతులతో 461 విల్లాలను నిర్మించి విక్రయించారు, హెచ్ఎండిఏ వెంచర్ అంటేనే అన్ని పత్రాలు సరైన విధంగా ఉంటేనే అనుమతులు వస్తాయి కదా అని నమ్మకంతో ఈ కాలనీలో విల్లాలను కొనుగోలు చేశారు, వెంచర్ మధ్యలో కాలనీ వసతుల నిమిత్తం కొత్త స్థలాన్ని ఖాళీగా ఉంచారు, కొన్ని రోజుల క్రితం అట్టి స్థలం మేము కొనుగోలు చేశామని కొందరు రియల్ వ్యాపారాలు వచ్చి నిర్మాణ పనులు చేపడుతూ ఉంటే కాలనీవాసులు అడ్డుకొని ప్రభుత్వ అధికారులకు, కాలనీ నిర్మాణదారులకు ఫిర్యాదు చేశారు, నిర్మాణదారులు అట్టి 27 ఎకరాల స్థలాన్ని పూర్తిగా సర్వే చేయిస్తే, అట్టి కాలనీలో కొంత ప్రభుత్వ స్థలం ఉందని, ప్రభుత్వ సర్వే నంబర్లు ఆగు 198లో 11 విల్లాలు, 199లో 5 విల్లాలు, 204లో 8 విల్లాలు, 208లో 9విల్లాలు, 210లో 12 విల్లాలు మొత్తం 42 విల్లాలు ప్రభుత్వ స్థలంలో నిర్మించి అమ్మకం జరిపారని తేల్చారు. ఇదే విషయమై విల్లా యజమానులు కాలనీ నిర్మాణదారులగు వెంకట నరసింహ, ప్రస్తుత కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావు ఇంటూరు ప్రసాద్ సంప్రదించగా ఇంటి యజమానులు ఎలాంటి భయభ్రాంతులకు గురి కావద్దని నిజంగా మీ విల్లాలు ప్రభుత్వ స్థలంలో ఉంటే కనుక అట్టి స్థలాలకు బదులుగా వేరే ఒక స్థలంలో అన్ని వసతులతో ఇంటి నిర్మాణం చేసి ఇస్తామని 20 రోజులు తమకు సమయం కావాలని ఉప్పంద పత్రం రాసుకున్నారు, 20 రోజులు గడిచాక కూడా అట్టి నిర్మాణదారులు స్పందన లేకపోవడంతో తీవ్ర ఆవేదనతో రోడ్డెక్కిన విల్లా యజమానులు. పది సంవత్సరాల క్రితం హెచ్ఎండిఏ అనుమతులతో ఇంత పెద్ద నిర్మాణ సంస్థ లేఅవుట్ మధ్యలో రెండు ఎకరాల ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపడుతూ ఉంటే భూమి అనుమతులు ఇచ్చిన రెవెన్యూ శాఖ, ఇంటి నెంబర్లు ఇచ్చిన పంచాయతీరాజ్ శాఖ, సంబంధిత ఇరిగేషన్ శాఖ విద్యుత్ శాఖ అధికారులు ఏమి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు, ఇప్పుడు మేము ఎక్కడికి వెళ్లాలి కోట్లు పెట్టుబడి పెట్టి లోన్లు తీసుకుని కొనుగోలు చేసిన ఇల్లు అక్రమంగా ప్రభుత్వ స్థలంలో ఉన్నట్లు వెలుగులోకి రావడంతో విల్లా యజమానులు తీవ్ర నిరాశలో మునిగిపోయారు, ఎంఓయు ఒప్పంద పత్రం ప్రకారం బిల్డర్లు వెంకట నరసింహ, కందుకూరి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఇంటూరి ప్రసాద్ ప్రభుత్వ స్థలంలో ఉన్న విల్లాలకు బదులు మరొక ప్రైవేటు స్థలంలో ఇంటి నిర్మాణం చేసి తమకు అప్పగించాలని, ఈ విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో రెయిన్బో డెవలపర్స్ కార్యాలయం ముందు హెచ్ఎండిఏ కార్యాలయం ముందు ఆత్మహత్యలకైనా సిద్ధమని విల్లా యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు..




## ఘనంగా అంతర్ జిల్లా రాష్ట్రస్థాయి
# ఖోఖో క్రీడోత్సవాల ప్రారంభం

- లాంచనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్
- క్రీడలు, క్రీడాకారులకు సంపూర్ణ సహకారం

**పటాన్ చెరు నవంబర్ 29, (సిరి న్యూస్) :** విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా సహకారం అందిస్తే భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు ప్రాతినిధ్యం వహించే అవకాశాలు లభిస్తాయని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం పటాన్ చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన 44 వ తెలంగాణ అండర్ 14 ఖో ఖో బాల-బాలికల అంతర్ జిల్లాల చాంపియన్‌షిప్-2025 పోటీలను టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, ఖో ఖో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జంగా రాఘవ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుండి తరలి వచ్చిన క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థి విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గ కేంద్రాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. విద్యార్థులకు క్రీడల పై ఆసక్తి పెంపొందించేలా నిరంతరం ఉచిత శిక్షణ, క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో జాతీయ స్థాయి పోటీలకు సైతం ఆతిథ్యం అందించ బోతున్నట్లు తెలిపారు. మూడు రోజుల పాటు జరగనున్న క్రీడోత్సవాల కు సంపూర్ణ సహకారం అందిస్తూ అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పాల్గొనే విధంగా క్రీడాకారుల శిక్షణ అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, సిఐ వినాయక్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఖో ఖో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి కిషన్, కార్యదర్శి శ్రీకాంత్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.




## ఇంద్రేశం ప్రభుత్వ బడి పిల్లల బర్త్ డే వేడుకలు




**పటాన్ చెరు నవంబర్ 29, (సిరి న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు చాలా మటుకు పేద విద్యార్థులైనందున వారు బర్త్ డే వేడుకలు చేసుకోలేని పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఇంద్రేశం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రతి నెల చివరి పని దినం రోజున ఆ నెలలో బర్త్ డే ఉన్న విద్యార్థులందరినీ వేదిక పైకి పిలిచి ఉపాధ్యాయుల విద్యార్థుల సమక్షంలో సంతోషంగా పిల్లలందరి చేత కేక్ కట్ చేయించి వారిని సంతోష పెట్టే మంచి కార్యక్రమం ప్రారంభించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏనుగు శ్రీనివాస్ రావు తెలియ జేశారు. ఈ సందర్భంగా నవంబర్ నెలలో పుట్టిన 14 మంది విద్యార్థులచే శనివారం నాడు సామూహికంగా బర్త్ డే కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, శారద, లక్ష్మణ్ రావు, ఎల్లారెడ్డి, మౌనిక లు పాల్గొన్నారు.

## పటాన్ చెరులో దీక్ష దివస్



**పటాన్ చెరు నవంబర్ 29 (సిరి న్యూస్) :** పటాన్ చెరు పట్టణం లోని ఐ బి గెస్ట్ హౌస్ వద్ద శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, పటాన్ చెరు నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నాయకులు అందరూ సంగారెడ్డిలో జరిగే దీక్షా దివస్ కార్యక్రమానికి తరలి వెళ్లారు.

# చివరి రోజు భారీగా నామినేషన్లు



**పటాన్ చెరు నవంబర్ 29, (సిరి న్యూస్) :** గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ లకు చివరి రోజు కావడంతో ఎక్కువ సంఖ్యలో ప్రజలు హాజరై తమ తమ నామినేషన్లు దాఖలు చేశారని ఎన్నికల అధికారి ఎంపీడీవో యాదగిరి తెలిపారు. మూడవ రోజు భానూరు, క్యాసారం, నందిగామకు జరిగినటువంటి నామినేషన్ ప్రక్రియలో భానూరు: సర్పంచ్ పదవి కోసం 4 గురు వార్డ్ మెంబర్ పదవుల కోసం 52:నామినేషన్ లు దాఖలు చేశారు. క్యాసారం సర్పంచ్ పదవి కోసం 4 నామినేషన్ లు దాఖలు చేశారు. అలాగే క్యాసారం వార్డు నెంబర్ పదవి కోసం 29 మంది తమ తమ నామినేషన్లు దాఖలు చేశారు. నందిగామ సర్పంచ్ పదవి కోసం 5 గురు నామినేషన్లు దాఖలు చేశారు. నందిగామ వార్డ్ మెంబర్ పదవుల కోసం 45 నామినేషన్ లు దాఖలు చేశారని చెప్పారు. ఈ రోజు మూడు గ్రామ పంచాయతీ ల కి సంబంధించిన నామినేషన్ మొత్తము 13 సర్పంచ్ పదవుల కోసం వార్డ్ మెంబర్ల పదవుల కోసం 126 నామినేషన్లు దాఖలు చేశారని ఆయన తెలిపారు. అలాగే ఈ మూడు రోజుల లో నామినేషన్ ప్రక్రియ పూర్తి అయ్యేసరికి భానూరు సర్పంచి పదవి కోసం 6 గురు, వార్డ్ మెంబర్ పదవుల కోసం 65 నామినేషన్ లు దాఖలు చేశారని అన్నారు. క్యాసారం సర్పంచు పదవి కోసం 8 వార్డ్ మెంబర్స్ కోసం 56, నందిగామ సర్పంచ్ పదవి కోసం 9 గురు,నందిగామ వార్డ్ మెంబర్ పదవుల కోసం 64, నామినేషన్లు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భానూర్ రిటర్నింగ్ అధికారి డాక్టర్ ఎన్ యోగి బాబు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వి ప్రకాష్, కేసారం, నందిగామ రిటర్నింగ్ అధికారి షరీఫ్ మీయ, రిటర్నింగ్ అధికారులు వెంకటేశ్వర్లు సుధారాణి, లు పాల్గొన్నారు. ఈ నామినేషన్ ల ప్రక్రియను సహాయ ఎన్నికల అధికారి ఎంపీడీవో యాదగిరి సహాయ జిల్లా ఎన్నికల అధికారి ఎంఆర్ఓ రంగారావు, ఎంపీ ఓ హరీష్ శంకర్ గౌడ్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో బందోబస్తు ప్రక్రియను పటాన్ చెరువు డీ ఎస్ పీ ప్రభాకర్ ఆధ్వర్యంలో బీ డీ ఎల్ భానూర్ సీ ఐ వినయ్ కృష్ణ, సంభందిత సబ్ ఇన్స్పెక్టర్లు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్లు



**సదాశివపేట. నవంబర్ 29. (సిరి న్యూస్) :** సదాశివపేట మండలంలోని ఆరూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తరపున నాయి కోటి లావణ్య మధు, 10మంది వార్డు సభ్యులతో శనివారం నాడు గ్రామ పెద్దలు, యువకుల తో భారీ ర్యాలీగా వచ్చి ఆరూరు గ్రామ పంచాయతీ భవన్ లో నామినేషన్ వేయడం జరిగింది.

## దౌల్తాబాద్ గ్రామ 5వ వార్డు
# పదవికి జావేద్ నామినేషన్



**హత్నూర, నవంబర్ 29,(సిరి న్యూస్) :** హత్నూర మండలంలోని దౌల్తాబాద్ గ్రామం 5వ వార్డు సభ్యుడి పదవికి జావేద్ నామినేషన్ దాఖలు చేశారు. ప్రజాసేవలో ముందడుగు వేసి గ్రామస్తుల సమస్యలను పరిష్కరించగల అభ్యర్థిగా ఆయన స్థానిక ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించారు. జావేద్, తన వార్డులో ఎదురయ్యే మౌలిక సదుపాయాల సమస్యలు, నీటి – విద్యుత్ సరఫరా, రహదారి అభివృద్ధి, శుభ్రత వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలతో సమన్వయంగా పని చేస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా తాను పోటీలో నిలుస్తున్నానని, ప్రజల సహకారం తనకు బలాన్నిస్తుందని పేర్కొన్నారు. నామినేషన్ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు , యువత పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి కృషి చేసే యువ నాయకుడిగా జావేద్ పోటీ హోరును మరింత పెంచినట్లు గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

Published by Badhe Jayasree on behalf of Siri Media. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : 9697889922. E-Mail : siridailynews@gmail.com.



# ప్రజాస్వామ్య పండుగలో పౌరులంతా భాగస్వాములు కావాలి

## ఫ్లాగ్ మార్చ్ – బెజ్జంకి పోలీస్

**సిద్దిపేట, సిరి న్యూస్ ః** రాబోవు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో, సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు, సిద్దిపేట్ డివిజన్ ఏసిపి రవీందర్ ఆధ్వర్యంలో ఈ రోజు 29.12.2025 , బెజ్జంకి లో భారీ 'ఫ్లాగ్ మార్చ్' నిర్వహించబడింది. ఎన్నికల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం, పౌరులందరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎలాంటి భయాలకు, ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సిద్దిపేట ఏసిపి రవీందర్ సూచించారు. ఓటు వేయడం కేవలం హక్కు మాత్రమే కాదు, బాధ్యత అని తెలియజేస్తూ, 100% పోలింగ్ సాధించే లక్ష్యంతో ఈ ఫ్లాగ్ మార్చ్ జరిగింది. ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా, పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని, ప్రజలు నిశ్చింతగా తమ దైనందిన కార్యక్రమాలను నిర్వహించుకోవచ్చని సిద్దిపేట ఏసిపి రవీందర్ తెలిపారు. సిద్దిపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను మాట్లాడుతూ : "ప్రజాస్వామ్యానికి ఓటు పటిష్టమైన పునాది. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి. యువత, మహిళలు, వృద్ధులు అని తేడా లేకుండా అందరూ ఈ ఎన్నికల పండుగలో చురుగ్గా పాల్గొని, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలి." అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మార్చ్ లో సిద్దిపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను, బెజ్జంకి ఎస్సై సౌజన్య, మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.









# స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

గజ్వేల్ నవంబర్ 29 (సిరి న్యూస్)జగదేవపూర్ గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా రాచకొండ హరీష్ నామినేషన్ దాఖలు చేశారు, శనివారం నాడు జగదేవపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు తన నామినేషన్ పత్రాలను అందజేశారు,ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు

# ఏకగ్రీవం కోసం బెదిరించిన, ప్రలోభ పెట్టిన కఠిన చర్యలు తప్పవు

### సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్ ఎం విజయ్ కుమార్



**సిద్దిపేట నవంబర్ 29(సిరి న్యూస్)** గ్రామ పంచాయతీ ఎన్నికలు-2025 సందర్భంగా ఎవరైన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏదైనా ర్యాలీ లేదా బహిరంగ సభ నిర్వహించాలంటే తప్పనిసరిగా సంబంధిత అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలి. ప్రచారానికి ఉపయోగించే వాహనాలకు అనుమతి కొరకు సంబంధిత మండల తహశీల్దార్ కు దరఖాస్తు సమర్పించి, తప్పనిసరిగా అనుమతి పొందవలెను. ముందస్తు అనుమతి లేకుండా ఎవరైనా ర్యాలీలు లేదా సమావేశాలు నిర్వహించినట్లయితే, అట్టి వారిపై ఎన్నికల నిబంధనల ప్రకారం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయి. మరియు నామినేషన్ల ఉపసంహరణ సమయంలో లేదా ఏకగ్రీవం కోసం ఎవరినైనా బెదిరించిన, ప్రలోభ పెట్టిన లేదా ఏదైనా ఇతర మార్గాల ద్వారా బయపెట్టిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయి. గ్రామ పంచాయతీ ,ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయుటకు మరియు ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించుటకు ముఖ్య సూచనలు ఎన్నికల యొక్క పవిత్రతను కాపాడటానికి మరియు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడటానికి ఉద్దేశించబడినవి. పోటీ చేయు అభ్యర్థులు మరియు వారి మద్దతుదారులు ఎన్నికల నియమాలను మరియు చట్టాలను గౌరవించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని కోరడమైనది.